**Sakshi**

# ములుగు ఫారెస్ట్ కాలేజీ పోస్టుల భర్తీకి అనుమతి

సాక్షి, హైదరాబాద్: మెదక్ జిల్లా ములుగులోని ఫారెస్ట్ కాలేజి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌సీఆర్ఐ)లో ఖాళీగా ఉన్న 19 పోస్టులను టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు ఆర్థికశాఖ కార్యదర్శి ఎస్.శివశంకర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా ఈ కాలేజీలోని రెండు ప్రొఫెసర్, 4 అసోసియేట్ ప్రొఫెసర్, 12 అసిస్టెంట్ ప్రొఫెసర్, ఒక లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోనున్నారు. ఈ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా లోకల్ కేడర్, రోస్టర్ పాయింట్లు, అర్హతలు తదితర విషయాలను పరిశీలించి భర్తీకి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా టీఎస్‌పీఎస్సీ కార్యదర్శికి ఆర్థికశాఖ సూచించింది.